# అన్ని విభాగాల్లో జయభేరి




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 23 | ఏప్రిల్ | 2025



# ప్రజలకు నాణ్యమైన ఆహారం



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిసూచించారు. మంగళవారం ఆయన సభ్యులతో కలసి జిల్లాలో పర్యటించారు. సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని ఆయన బృందంతో కలిసి తనిఖీ చేశారు.చిన్నపిల్లలు,గర్భిణులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించి,ఎలాంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు.తరువాత జామ్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు.విద్యార్థులతో మాట్లాడి,వారికి అందుతున్న ఆహారంపై సమాచారం సేకరించారు.మెనూ ప్రకారం భోజనం అందుతోందా అని అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన ఆహారం తీసుకుని శారీరక దృఢత్వం పెంపోందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని,సోన్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.గర్భిణులు,బాలింతలకు పోషకాహారం అవసరమని అన్నారు.కడ్తాల్ గ్రామంలోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఆయన,పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం అర్హులకూ చేరేలా చూడాలని రేషన్ డీలర్లకు సూచించారు.పంపిణీ చేసే బియ్యంలో పోషక విలువలు ఉన్నాయని చెప్పారు.అనంతరం బియ్యం నిల్వ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,కమిషన్ సభ్యులు వి.ఆనంద్, ఆర్.శారద, ఎం.భారతి,బి.జ్యోతి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,డిఈఓ పి.రామారావు,డిఎంహెచ్వో రాజేందర్,ఆర్డీవోలు రత్న కళ్యాణి,కోమల్ రెడ్డి,జిల్లా సంక్షేమశాఖ అధికారులు శ్రీనివాస్,రాజేశ్వర్ గౌడ్,మోహన్ సింగ్,అంబాజీ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఇళ్లు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం ఎన్‌టిపిసి టీటీఎస్ కాకతీయ సమావేశ మందిరంలో దుస్తులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇల్లు లేని పారిశుద్ధ్య కార్మికులకు తాను ఇల్లు కట్టించి ఇస్తానని చెప్పారు. నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులకు తాను అండగా ఉంటానన్నారు. కార్మికుల ఆరోగ్యం, రక్షణ, భద్రత పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వారికి మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు భద్రత పరికరాలు అందజేసేందుకు త్వరలో సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, ఈఈ రామన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడు.. కాకతీయ నెంబర్ వన్




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** అప్పుడైనా ఇప్పుడైనా ఎప్పుడైనా కాకతీయ నెంబర్ వన్ స్తానంలో ఫలితాలు సాధిస్తూ ప్రజా మన్ననలతో పాటు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందని కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ సిహెచ్ తేజస్విని అన్నారు. మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్తాయిలో మూడు, నాలుగు, ఐదు ర్యాంకులతో పాటు బైపిసిలో సైతం మూడు, నాలుగు ర్యాంకులను అదేవిధంగా జూనియర్ ఇంటర్‌లో రాష్ట్రస్థాయి రెండు, మూడు ర్యాంకులతో, బైపిసిలో సైతం మూడు, నాలుగు ర్యాంకులను సాధించి రాష్ట్రస్తాయిలో తలమానికంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్తులకు శుభాభినందనలు తెలియజేస్తూ ఇంతటి కీర్తికి కారణమైన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రణదీష్ శర్మ, సందీప్ కులకర్ణి, వైస్ ప్రిన్సిపాల్ శ్యామ్, జ్యోత్స్న, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పని దినాలు తగ్గిస్తే తిరుగుబాటు ఖాయం




**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పని దినాల్లో కోత విధిస్తున్నారని పని దినాలు తగ్గించి కూలీలను పనికి దూరం చేసే కుట్రలను ఆపాలని, లేని పక్షంలో ఉపాధి కూలీల తిరుగుబాటు తప్పదని బికెఎంయూ రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశంలోని పేదలందరికి చేతినిండా ప్రతి రోజు పని కల్పించాలనే లక్ష్యంతో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో 12 కోట్ల పనిదినాలు ఉపాధి కూలీలకు కల్పించాల్సింది పోయి, గత ఏడాది 8కోట్ల పనిదినాలు ఉంటే ఇప్పుడు 6.5 కోట్ల పనిదినాలు కల్పిస్తూ కేంద్రప్రభుత్వంతక్కువ పనిదినాలు కేటాయించడం సరికాదన్నారు. దీని వల్ల గ్రామీణ కూలీల వలసలు, ఆత్మహత్యలు పెరుగుతాయని అన్నారు.

# యశోద ఆసుపత్రిలో విజయవంతంగా..

# కాంప్లెక్స్ వాస్కులర్ సర్జరీ




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కాలికి సాధారణ పుండే కదా అని నిర్లక్ష్యం చేస్తే కొన్నిసార్లు కాలును తొలగించే పరిస్థితి సైతం రావచ్చని ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. సోమవారం కరీంనగర్ యశోధ మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మధుమేహం, బిపి, సిగరెట్, తంబాకు, గుట్కా తినే వారు కాలికి పుండు ఏర్పడినా , కాలు నల్లగా మారినా అత్యవసర చికిత్స తీసుకోవాలని, లేనిపక్షంలో రక్తనాళాల్లో రక్తం ఆగిపోయి కాలు అంతటికీ ఇన్ఫెక్షన్ సోకి కాలు తొలగించాల్సి వస్తుందని తెలిపారు. కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన కృష్ణమూర్తి అనే పేషెంట్ కాలి బొటన వేలికి గాయం కావడంతో వాపు, పుండు వంటి సమస్యతో హాస్పిటల్‌లో చేరాడని, అప్పటికే పలు రక్తనాళాల్లో రక్తం ఆగిపోయినట్లు , ఇన్ఫెక్షన్ సోకినట్లు పరీక్షల్లో తేల్చారు. ఇది పెరిఫెరల్ అర్టరీ డిసీజ్‌గా నిర్ధారించారు. వ్యాధి తీవ్రత దృష్ట్యా అనుభవజ్ఞులైన వైద్య బృందం చేస్టంట్, అన్జియోప్లాస్టి ద్వారా వాస్కులర్ సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు. ముదిరిన వయస్సు మధుమేహంతో కూడిన తీవ్రమైన ఫెరిఫరల్ వ్యాధికి ఒక అద్భుతమైన ఉదాహరన అని ఖచ్చితమైన ప్రణాళిక నిర్ధారణతో రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించగలిగామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాస్కులర్ డిసీజ్‌ల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పేషెంట్ మాట్లాడుతూ అధునాతన వైద్య పరీక్షలు, అనుభవజ్ఞులైన డాక్టర్లు ఉండడంతో సమస్యను త్వరగా గుర్తించి నయం చేశారని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. సమావేశంలో వైద్యులు, మెడికల్ సెంటర్ సిబ్బంది,అధికారులు, తదితరులున్నారు.

## చందయ్య పల్లెలో నీటి సమస్య తీరింది



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** బుగ్గారం మండలం చందయ్యాపల్లెలో తాగునీటి సమస్య ఉన్నదని చెప్పిన వెంటనే స్పందించి బోర్ వేయించి దాహార్తి తీర్చిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గ్రామస్థులు అభినందించారు.జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్య పల్లె లో ఎస్సి కాలనిలో నీటి సమస్య ఉంది అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గ్రామస్థులు తెలియచేయగా వెంటనే స్పందించి మంగళవారం బోర్ వేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కొబ్బరికాయ కొట్టి బోర్ ను ప్రారంబించారు. ఆ కాలనీ వాసులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నగునూరి నర్సాగౌడ్,సత్యనారాయణ రావు, దేశవేణి శంకర్, గాదె ప్రభాకర్,మ్యాకల వెంకటేష్,గాదే శంకర్,కృష్ణా రెడ్డి, రాచకొండ జల,కలమడుగు రాజమ్మ,నక్క గంగారాం, లక్ష్మీ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత విఐ లెనిన్

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత కామ్రేడ్ విఐ లెనిన్ 155వ జయంతి వేడుకలను హుజురాబాద్ సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మర్రి వెంకట స్వామి హజరై విఐ లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ విఐ లెనిన్ అక్టోబర్ విప్లవ మహానాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులుపంజాల శ్రీనివాస్, గోవిందుల రవి, లంకదాసరి కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## విఐ లెనిన్‌కు ఘన నివాళి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత కామ్రేడ్ విఐ లెనిన్ 155వ జయంతి వేడుకలను హుజురాబాద్ సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరై విఐ లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వీఐ లెనిన్ అక్టోబర్ విప్లవ మహానాయకుడని కొనియాడారు. అదే విధఃగా ప్రప్రథమ సోషలిస్ట్ రాజ్య నిర్మాత, పేద వర్గాల కోసం అనుక్షణం తపించిన యోధులని కొనియాడారు. ప్రపంచ భావితరాలకు సోషలిజం వ్యవస్థపై నిరంతరం శ్రమించిన కృషీవలుడని, శ్రామిక వర్గ విప్లవం మొదలుకొని పెట్టుబడి దారీ విధానాన్ని అంతమొందించేందుకు కార్మిక వర్గాలకు అనుగుణంగా రాజ్యం ఉండాలని పాటుపడిన ఒక బృహత్తరమైన శక్తి వీఐ లెనిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్, గోవిందుల రవి, లంకదాసరి కళ్యాణ్ తదితరులున్నారు.

## పాదయాత్ర చేశా.. 'ఎల్లంపల్లి' నీటిని ఇచ్చా!

**ప్రజాపక్షం/అంతర్గాం :** కోతల్లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేసి అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉందని, రైతులకు రుణమాఫీ ఏక కాలంలో అందించడం జరిగిందని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పాదయాత్ర సందర్భంగా తాను ఇచ్చిన మాట ప్రకారం ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగు నీటిని రామగుండం నియోజకవర్గం రైతాంగానికి అందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఒబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, మండల అధ్యక్షులు పెంద్రు హన్మాన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటి చైర్మన్ మడ్డి తిరుపతిగౌడ్, గ్రామ అధ్యక్షులు మెరుగు కుమార్‌గౌడ్, నాయకులు ఊరటి మహేష్, తమ్మనవేని కుమార్, బుసిపాక సాగర్, ఉప్పుల అశోక్, వేల్పుల కుమార్, ఉప్పుల వెంకటేష్, పెద్దల రమేష్, పెండ్యాల సాగర్, రైతులు పొనగంటి నంబయ్య, నాడం అంజయ్య, తోట సత్తయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తుల రాములు, వేముల సత్తయ్య, తమ్మనవేణి పెద్ద మల్లయ్య, గోలి వైకుంఠం, తమ్మనవేని కోమల, భైరి జ్యోతి, పూరెల్లి అంజలి పాల్గొన్నారు.

# కటింగ్‌లు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని, ఎటువంటి కటింగ్‌లు లేకుండానే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది రోజువారీగా కొనుగోలు



ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతులకు ఏదైనా ఇబ్బంది కలిగితే, నేరుగా తనని సంప్రదించొచ్చని భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, సన్న వడ్ల కొలుకోలులో క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లించి అన్నదాతలకు అండగా నిలిచిందని వివరించారు. ఈ సీజన్‌లో కూడా బోనస్ అందించి, రైతులను ఆదుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాస్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నర్సాగౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కస్తూరి మల్లేష్, మాజీ సర్పంచులు కొండపల్లి సంతోష్ రావు, గాదె తిరుపతి, సురేందర్ రావు, రఘుపతి, రాజు, సంతోష్, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తప్ప, తాలు లేకుండా చూడాలి

**ప్రజాపక్షం/సారంగపూర్ః** రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తప్పతాలు లేకుండా చూసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యాన్ని శుభ్రం చేసి తీసుకురావాలని , రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. సీరియల్ నెంబర్ పాటించాలని రోజు మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లర్లకు పంపాలని హమాలీలు ఎండలు ఎక్కువ ఉన్నందున ప్రొద్దున మరియు సాయంత్రం పనిచేసుకోవాలని అన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం అర్పపల్లి గ్రామంలోని డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఐకెపి. పిఎసిఎస్ ఫ్యాక్స్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సి హెచ్ మనోజ్‌కుమార్, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూధన్, సారంగపూర్ తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, మాజీ ఎంపీపీ కోల జమునశ్రీనివాస్, ఏపీఎం రాజయ్య, పిఏసీఎస్ మాజీ చైర్మన్‌లు జి.మల్లారెడ్డి, నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్‌గౌడ్, మాజీ డైరెక్టర్లు తోట మల్లయ్య, సామల్ల గంగాధర్, అత్తినేని నరేష్, తదితరులు పాల్గొన్నారు

## భూసమస్యల పరిష్కారానికి భూ భారతి



**ప్రజాపక్షం/సారంగపూర్ః** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో జగిత్యాల డా.సంజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. మండలానికి చెందిన 51 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 15 లక్షల 56 వేల రూపాయల విలువగల చెక్కులను, 17 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ పంపిణీచేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని, భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా నష్టపోయారని స్థానికంగా భూ సమస్యలు పరిష్కరించే అవకాశం లేకుండా ఉండేదని కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేల తిరిగారని, అధికారులు నిస్సహాయులుగా ఉండిపోయారని అన్నారు. భూ యజమానులకు లాభం చేకూర్చే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపోందించామని పేర్కొన్నారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రజల్లో అపోహాలు తొలగించే విధంగా అధికారులు కృషి చేయాలని రెవెన్యూ సదస్సులు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రతి ఏటా డిసెంబర్ 31 నాడు రెవెన్యూ రికార్డులు భద్రపరచడం ఆన్‌లైన్ ద్వారా ప్రజలముందుఉంచడం గొప్ప విషయమన్నారు. ఆర్డీవో మధుసూధన్, ఎంఆర్‌వో జమీర్, ఎంపీడీవో గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్ర రామచంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సురేంధర్, మాజీ సర్పంచ్‌లు గుర్రాల రాజేంధర్‌రెడ్డి, బొడ్డుపల్లి రాజన్న, ఢిల్లీ రామారవు, రమణరావు, ప్రసాద్‌గౌడ్, తాజా మాజీ ప్రతినిధులు నాయకులు సుధాకర్‌రావు, మల్లారెడ్డి ప్రేమానందం,శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి,కొక్కు గంగారాం, ఆనంద్, రైతులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## నేటి నుండి అభయాంజనేయ ఆలయ బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీం రాజ్ పల్లి గ్రామంలో ఆలయ భూదాతలు చింతపండు తిరుపతిరెడ్డి శశికళ దంపతులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నేటి బుధవారము గురువారము రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. బ్రహ్మశ్రీ అత్తులూరి బాల శంకర శాస్త్రి( ఆంధ్రప్రదేశ్ ), బ్రహ్మశ్రీ నాగుల మల్యాల వీరాచార్యులు( పెద్దపల్లి ) వేద బ్రాహ్మణుల కమిటీ బృందం కరకముల చేత పూజలు నిర్వహించబడును.నేటి బుధవారం గణపతి పూజ, స్వామివారికి విశేష అభిషేకము, అగ్ని ప్రతిష్టాపన హోమాలు నిర్వహించబడును. సాయంత్రం ఐదు గంటలకు మహిళల చేత సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించబడును. అలాగే 24 గురువారం రోజున, సర్వదేవత హోమాలు, మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేక, తీర్థ ప్రసాద వితరణ, ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించబడును.ఈ కార్యక్రమంలో భక్త మహాశయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్ కోరారు.

## చందయ్యపల్లెలో బడిబాట

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోనిచిన్నాపూర్, చందయపల్లెలో చిన్నాపూర్ మండల పరిషత్ అప్పర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల ముందస్తు బడిబాట కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.అలాగే మండలంలోని శేఖల్ల లో బడి బాట కార్యక్రమ కరపత్రాన్ని ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చదుకోవాలని పేరెంట్స్, విద్యార్థులకు తెలియచేబుతు బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామములోని గడప గడపకి వెళ్ళి వివిధ ప్రైవేట్ పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల తల్లితండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రాముఖ్యతను వివరించి ప్రభుత్వ పాఠశాలలకు పంపేవిధంగా ప్రేరేపించడం జరిగిందని టీచర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నాపూర్, శేఖల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుల్లు షబానా బేగం, మోహన్ రెడ్డి, సీ ఆర్ పీ. పురుషోత్తం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు త్రితేజ, సురేష్ చందర్,శ్రీనివాస్ లచ్చన్న, శేఖర్, రొట్టె శ్రీనివాస్,మాడురీ శ్రీనివాస్,కల్పన,మనోహర్, రవి ప్రసాద్, అతియా కౌసర్, పెద్దయ్య,అమూల్య, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బార్ ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/కోరుట్లః** జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీగాను బార్‌ను ఏర్పాటు చేయుటకు ధరాఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి తెలిపారు. ధరఖాస్తు రుసుము ఒక లక్షల రూపాయలు, ఫారం ఏ ద్వారా తమ దరఖాస్తులను జిల్లా మద్యనిషేద ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో జగిత్యాల యందు గానీ లేదా మద్యనిషేద ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కరీంనగర్ యందు గానీ రాష్ట్ర ఎక్సైజ్ కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఉదయం 10:30గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు , జగిత్యాల పేరు మీద డీడీ తీయాలని, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, ధరఖాస్తుని ఆధార్‌కార్డు, పాన్ కార్డు, జిరాక్సులు జతచేయాలని లాటరీ పద్దతిలో బార్‌ను ఎన్నుకోబడునని తెలిపారు. సంప్రదించాలని అన్నారు.

## ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ముత్తారం మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐడి కార్డ్స్, ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ లు హాజరై మాట్లాడుతూ కుటుంబ భరోసా పథకాన్ని ఫోటోగ్రాఫర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు అసోసియేషన్ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబ భరోసాలో చేరి మరణించిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 4,10,000/ రూపాయలు అందిస్తున్నామని అన్నారు. ఫోటోగ్రాఫర్లు ఏదైనా ప్రమాదం జరిగి మూడు నెలలకు పైగా పనిచేసుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఫోటోగ్రాఫర్ల పిల్లల చదువులకు ఆర్థిక చేయూత అందిస్తున్నామని అన్నారు.ఈ నెల 30 తేదీ లోపు కుటుంబ భరోసా పథకంలో చేరాలని, మండలంలోని ఫోటో వీడియోగ్రాఫర్స్ అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఫోటోగ్రాఫర్లకు ఐడీ కార్డులు, 10 లక్షల ఇన్సూరెన్స్ బాండ్లను అందించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, ముత్తారం మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్, ప్రధాన కార్యదర్శి తిర్రి శ్రీనివాస్, కోశాధికారి సముద్రాల రాజేందర్,వీరాస్వామి,తిరుపతి, రాజు, సతీష్, క్రాంతి, రమేష్ పాల్గొన్నారు.

# నూతన చట్టం భూభారతితోనే భూ సమస్యల పరిష్కారం

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలె క్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండ లంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందిం చిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని,ముందుగా రాష్ట్రంలోని 4 మండ లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవ చ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంత రాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించి



దని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖా స్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలో పేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికా రులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హు లైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడా దిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీ లించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాదా బైనామా పరి ష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికా ర్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు,తది తరులు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు

ప్రజాపక్షం/చొప్పదండిః చొప్పదండి మండలం లోని రాగంపేట గ్రామంలో పశువైద్యాధికారి సదిగె రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పశుపోషకులకు పశువుల వ్యాధులపై పలు సూచనలు చేశారు. 108 పశువులకు ఈ శిబి రంలో టీకాలు వేసినట్లు డాక్టర్ రామకృష్ణ తెలి పారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది లక్ష్మి, గోపాలమిత్ర శ్రీనివాస్, పశుమిత్ర స్వప్న, నవీన్ పశువులకు చికిత్స అందజేశారు. కార్యక్ర మంలో చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రైతులు మామిడి కనకయ్య, గోపు జనార్ధన్ రెడ్డి, బసరవేణి రాజయ్య, గంగయ్య తదితరులు పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించారు.

## చలివేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగర పాలక కార్యాలయం, గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, నగర పాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, ఈఈ రామన్, కాంగ్రెస్ పార్టీ నగర, పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, పాతిపల్లి ఎల్లయ్యలు పాల్గొన్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.

## ఘనంగా లెనిన్ జయంతి

ప్రజాపక్షం/గోదావరిఖని : రష్యా విప్లవ రథసా రథి వి.ఐ.లెనిన్ 155వ జయంతి ఉత్సవం, సీపీ ఐ(ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవ సభను గోదావరిఖని ఐ.ఎఫ్.టి.యు. కార్యాలయంలో మంగళవారంనిర్వహించారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈదు నూరినరేష్‌పార్టీ జెండాను ఎగురవేశారు. ఐ.ఎ ఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ మార్క్సిస్టు మావో ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ పోరాట స్పూర్తితో సమ సమాజ స్థాపనకై పోరాడుదామని పిలుపునిచ్చారు. రష్యా విప్ల వాలు ఆదర్శంగా తీసుకొని భారత దేశంలో అనేక విప్లవాలు, పోరాటాలు జరిగాయన్నారు. పేద ప్రజలకు విముక్తి కలిగే మార్గాన్ని చూపిం చిన ఎర్రజెండా నాయకత్వంలో అనేక ఉద్య మాలు చేసినట్లు తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఐ.రాజేశం, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, కొండ్ర మొగిలి, ఎర్ర రవికుమార్, సమ్మెటి తిరు పతి, పెరుక వెంకటస్వామి, రమేష్, సదయ్య, దుర్గం పోచయ్య, నారాయణ, ప్రవీణ్, ప్రేమ్‌కు మార్, లక్ష్మి, సుజాతలు పాల్గొన్నారు.

## నష్టపరిహారం

ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల, రాణాపూర్ గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు చిత్రప టానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ డీసీసీప్రధానకార్యదర్శి సూర సమ్మయ్య మాట్లా డారు. ఎన్‌టిపిసి సోలార్ విద్యుత్తు ప్లాంటులో కన్నాల, రాణాపూర్ గ్రామాలకు చెందిన కల్లు గీత కార్మికులు ఈత చెట్లను కోల్పోయారని, మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎన్‌టిపిసి అధికారులతో మాట్లాడి నష్టపరిహారం ఇప్పించారన్నారు.కొండ్ర శంకర్, గౌడ సంఘం అధ్యక్షులు సముద్రాల కనకయ్య, మాజీ ఉప సర్పంచి బాలగొని కుమార్‌గౌడ్, కంకటి రవి గౌడ్, పుర్రెల్ల చందు గౌడ్, పరుశురాంగౌడ్, నేరేళ్ల శ్రీనివాస్‌గౌడ్,బుర్ర రాజాగౌడ్ ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల విజయఢంకా







ప్రజాపక్షంప/కరీంనగర్ ప్రతినిధిః ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ట్రినిటీ జూనియర్ కలా శాలలు కరీంనగర్, పెద్దపల్లి విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి విజయఢంకా మోగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలల్లో చేరిన విద్యా ర్థుల ఫౌండేషన్ మెరుగుపరుస్తూ ఖచ్చితమైన ప్రణాళి కతో సిలబస్ పూర్తి చేసి తగినంత సమయం రివిజన్ కొరకు ఉపయోగించి విద్యార్థులలో నమ్మకం కలిగించగ లిగామన్నారు. తద్వారా ఒకరికి ఒకరు పోటీపడి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడానికి వీలయ్యిందని పేర్కొ న్నారు. ఇంటర్మీడియట్ విద్యావిధానంలో ట్రినిటీవ విద్యాసంస్థలు కరీంనగర్ పట్టణానికే తలమానికమని పేర్కొన్నారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు ధ్యేయంగా ఉన్నతవ విద్యను అందించడానికి నైపుణ్యతగల అధ్యా పక బృందం ఎప్పుడూ కృషి చేస్తోరని పేర్కొన్నారు. కార్య క్రమంలో ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడి లేని విద్యావిధానం మా ప్రత్యే కత అని, విద్యార్థులు చదువులో ఉన్న వెనుకబాటుత నాన్ని గుర్తించి సరిచేయడం ద్వారా ఉత్తమ మార్కులు సాధించడం వీలైందని తెలిపారు. ఇంటర్ మొదటి సంవ త్సరం ఎంపిసి ఫలితాల్లో 470 మార్కులకు గాను జి.మధురిమ 468, డి.సిరి వైష్ణవ్య, ఆర్.ఉమాదేవి, వికాశ సాహి, కె.శశాంక్, ఎ.లహరిక, ఈ.అనూష, బి.వైష్ణవి, వి.అర్చన, మేకల వైష్ణవి, ఎ.హారిక, కె.శ్రీవర్ష, ఎస్.శ్రీజ. పి.రిషిక, జె.శరణ్య, ఫబిత బనాయక్. ఎం. రశ్మిత, జి.నేహ, పి.నిఖిత మొత్తం 18 మంది 467 మార్కులు, 48 మంది 466 పైన, 67 మంది 465 పైన మార్కులు సాధించారు. ప్రథమ బైపిసి విభాగంలో పి.సహస్ర, ఎల్.హేమ నందిని 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించారు. జె.సౌమ్య, కె.విజయ లక్ష్మి, సిహెచ్ హాసిని ముగ్గురికి 437 మార్కులు, 16 మంది విద్యార్థులు 436, 21 మంది విద్యార్థులు 435 మార్కులు సాధించారు. ప్రథమ సిఇసి విభాగంలో వై.వైష్ణవి 494, డి.రాహుల్ 490, ఆర్పీ దీపిక 490మా ర్కులు సాధించారు. ప్రథమ ఎంఈసీ విభాగంలో భువన విజయ్ 479 మార్కులు, ఎ.శ్రావణి 467 మార్కులు సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను వి.రశ్మిత 995 మార్కులు జి.అజయ్, బి.హితేష్, సిహెచ్ బాలాజీ, ఎం.సంధ్య, కె.ప్రణతి, కె.సాయి సంహితలు 994 మార్కులు, 13 మంది విద్యార్థులు 993 పైన, 21 మంది 992 పైన, 27 మంది 991 పైన, 30 మంది విద్యార్థులు 990 మార్కులపైన సాధించారు. రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో డి.జ్యోత్స్నశ్రీ 996, వి.మహతి, కె.పల్లవి 994 మార్కులు సాధించారు. నలు గురు విద్యార్థులు 993 మార్కులపైన, ఏడుగురు విద్యా ర్థులు 992 మార్కులపైన, 12 మంది 99 మార్కులపైన, 16 మంది 990 మార్కులపైన సాధించారు. రెండవ సంవత్సరంలో సిఈసి విభాగంలో ఎ.శృతి 981 మార్కులు , ఎంఈసి విభాగంలో రిశక శర్మ 980 మార్కులు సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ట్రినిటీ విద్యాసంస్థలు ఉన్నత స్థాయి విద్యకు, ఉత్తమ మార్కులకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని, ఈ విజయ పరంపర భవిష్యత్తులోనూ కొన సాగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బ్రాంచ్‌ల అధ్యాపకులు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు అండ గులాబీ జెండా

ప్రజాపక్షం/రామడుగుః వరంగల్‌లో ఈ నెల 27న జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తర లించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపుని చ్చారు. మంగళవారం రామడుగు మండల కేంద్రంలోని వైశ్యభవన్‌లో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయకుండా అపసోపాలు పడుతుందని విమ ర్శించారు. 16 నెలల కాలంలో రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలను మోసం చేసి బూటకపు మాట లతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, ప్రజలంతా గమనిస్తు న్నారని, రాబోయే ఏ ఎన్నికైనా బిఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. రజతోత్సవ సభకు బయ లుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరిం చాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు.

## ఆలయాల అభివృద్ధికి నిధులేవి?



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి నియోజకవర్గం లోని పలు దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ. ఓదెల మల్లికార్జున స్వామి వారి దేవాలయ అభివృద్ధి గురించి మరియు ఆలయంలో నిత్యం పూజలు నిర్వహించే ఒగ్గు పూజారుల సమస్యల పరిష్కారానికి అలాగే నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధి పనుల గురించి మంగళవారం రోజున డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశామని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే పిల్లలను చేర్చాలి

### మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే పిల్లలను చేర్చాలని పెద్దపల్లి మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి మండలం లోని లిటిల్ క్రియేషన్స్, బచ్ పన్ , లక్ష పాఠశాలలకు 2025–26 విద్యా సంవత్సరంలోకి ఎటువంటి ఓపెనింగ్ అనుమతులు లేవని, తల్లిదండ్రులు విద్యార్థులను ఆ పాఠ శాలలో చేర్పించవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ఒకవేళ ప్రైవేటు పాఠశాలలో చేర్పించాలి అనుకుంటే ప్రభుత్వ ఆమోదం పొందిన పాఠశాలలో మాత్రమే చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉంది లేనిది తెలుసు కొని గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్చాలని మండల విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

ప్రజాపక్షం/రామడుగుః మండలంలోని పందికుంటపల్లి (కుర్మపల్లి) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిమ్మల్ల శ్రీనివాస్ ఇటీ వల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగ ళవారం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రామ డుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, నాయకులు కొడిమ్యాల రాజేశం, చిరుత రాంచంద్రం, చిమ్మల్ల శంకర్, మేకల బీరేష్, నాగ రాజు తదితరులున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల విజయదుందుభి



ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం : వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఇబ్రహీంపట్నం విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు, జగిత్యాల జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన ఎంపిసి సెకండ్ ఇయర్ విద్యార్థిని ఏ. సౌజన్య 989/1000, ఏ. రజిత 971/1000, బైపిసి సెకండ్ ఇయర్‌లో పి. సింధూ 974/1000, ఎస్. ధరణి 946/1000, సిఈసి సెకండ్ ఇయర్ టి. గంగోత్రి 891/1000, ఏ. శాలిని 800/1000,హెచ్ఈసి సెకండ్ ఇయర్‌లో బి. వరుణ్ 766/1000, కే. కొండ స్వామి 610/1000 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసి లో కే. అక్షయ 455/470, ఎం. అశ్విత 440/470, బైపిసిలో కే. నవీన 412/440, ఎస్. హిందూజ 385/440, సిఈసి లో కే. రతిక 458/500, వి. లోకేష్ 452/500, హెచ్ఈసిలో డి. హారిక 313/500, ఈ. అర్చన 310/500 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్, అధ్యాపకులు సంతోష్ కుమార్, అనూష, మధు, చందులు అభినందించారు. అలాగే తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు సెకండ్ ఇయర్ టాపర్స్ ఎంపిసి సాయిప్రియ 968/ 1000, బైపిసి వి. సింధూజ 959/ 1000, సిఈసి బి. అఖిల 842/1000, ఫస్ట్ ఇయర్ టాపర్స్ ఎంపిసి జి. హరిణి 462/470, బైపిసి రమ 420/440, సిఈసి ఇంద్రాణి 405/500 మార్కులుసాధించారు.

## వైద్య బృందానికి అభినందనలు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 సంవత్సరాల వయస్సు గల గొట్టేముక్కుల వీర రెడ్డి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్ తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏప్రిల్ 12న అడ్మిట్ అయ్యారని, ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీ లు సరిగా పని చేయకపోవడం, గుండె పని తీరు సామర్థ్యము సగం మాత్రమే ఉండటం, కిడ్నీల పనితీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డియోలజిస్ట్ తో 2 డి ఎకో పరీక్షలు, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డా కే. శ్రీనివాస్ రెడ్డి, డా. కృష్ణవేణి, డా. భవాని, డా. రామం మరియు డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ గారి పర్యవేక్షణలో ఏప్రిల్ 22న శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు పేషెంట్ కండిషన్ నిలకడగా వుందని తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన 32 సంవత్సరాల వయసు గల ఆసియ తబస్సుము పైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిందని చెప్పారు. తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త శ్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించగా డ్యూటీ లో వున్నా డా. ప్రియాంక, డా. రామం మరియు డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ గారు సకాలంలో స్పందించి ఆ మహిళా కు అవసరం అయినా రక్త పరీక్షలు నిర్వహించి పేషెంట్ కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి ఏప్రిల్ 22 న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో, ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, కష్టతరమైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## 93% విద్యార్థినులు ఉత్తీర్ణత

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని లో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93% విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని మంథని బాలికల మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ( టి.జి.ఎం.ఆర్.జే.సి) అస్మా జబీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి సంవత్సరం ఎంపీసీ కోర్సులో 100 శాతం, బైపిసి కోర్సులో 95.4 శాతం, రెండవ సంవత్సరం ఎంపీసీ కోర్సులో 80 శాతం, బైపిసి కోర్సులో 93.3% విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. రెండవ సంవత్సరం ఫలితాలలో విద్యార్థినులకు 1000 మార్కులకు గాను బైపిసి కోర్సులో ఎస్.హర్షిత కు 991, ఎం.లిపిక 989, మనుష 986, హర్షిని 918, సౌమ్య 957, మహీన్ 978, కే.గ్రేస్ 976 మార్కులు, ఎంపిసి లో సిహెచ్. సాహిత్య 947, సౌజన్య 926, వైశాలి 920 మార్కులు సాధించారని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో విద్యార్థినులకు ఎంపీసీ కోర్సులో 470 మార్కులకు గాను నిధా కు 464, సాయి వర్షిని 460, అక్షర 458, స్ఫూర్తి , అశ్విత, శ్రీజ లకు 437, ఆఫిన్ 424, శ్రీనిధి 422, సాయి ప్రసన్న 414 మార్కులు, బైపిసి కోర్సు లో 440 మార్కులకు గాను గీతాంజలి 423, రిమిషా 421, స్పందన 419 , అబేద 414, జావరియా 407 మార్కులు సాధించడం జరిగిందని అన్నారు. ఇంటర్ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించిన విద్యార్థులు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరికీ కొత్త చట్టంపై అవగాహన ఉండాలి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. రామడుగు మండల కేంద్రంలోని లక్ష్మి గార్డెన్‌లో మంగళవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావులేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగాఉండే విధంగా గ్రామీణ ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రుపొందించారని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ భూ భారతి చట్టం దేశానికి దిక్సూచిలా నిలవనుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని అన్నారు. ధరణి చట్టంలోని లోపాలు, రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. వారసత్వ భూముల మ్యూటేషన్‌కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహశీల్దార్ వెంకట లక్ష్మి , ఇతర శాఖల అధికారులు రైతులు, సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణం కోసం నిధుల కోసం విప్‌కు వినతి

ప్రజాపక్షం / ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామంలో రామాలయం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు నాయకులు వినతి పత్రం అందించారు. ఈ మేరకు ధర్మపురి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కట్ల భువనేశ్వర్, నాయకులు కోస్న బుచ్చిరెడ్డి, అల్లె రమేష్, చదువు శేఖర్ రెడ్డిలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విప్ లక్ష్మణ్ కుమార్‌ను కలిశారు. జైన గ్రామ ప్రజల చిరకాల వాంఛ అయిన గుట్ట మీద రామాలయం నిర్మాణం జరిపేందుకు రెండు ఎకరాలు విశాల స్థలముందని, అలాగే గల 15ఏళ్లుగా గుట్టపై సీతారాముల కళ్యాణం జరుపుతున్నామని వివరించారు. సానుకూలంగా స్పందించిన విప్ లక్ష్మణ్ కుమార్ గుడి నిర్మాణం కోసం దేవాదాయ శాఖ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు.

## కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ప్రజాపక్షం / ధర్మపురి : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం బోనూర్ గ్రామంలో మంగళవారం డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విప్ లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ధర్మపురి ఏఎంసి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, నాయకులు ఎస్. దినేష్, కుంట సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## జాతర ఉత్సవాలలో ఎమ్మెల్యే సంజయ్

ప్రజాపక్షం / మల్లాపూర్ : మండలంలోని రాఘవపేట రేగుంట గ్రామాలలో జరుగుతున్న జాతర ఉత్సవాలలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం రాఘవపేట గ్రామంలోని శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మల్లన్న స్వామి ఆలయ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజయ్ పాల్గొని పూజలు నిర్వహించగా, సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు డీలర్ మల్లయ్య, రామ్ రెడ్డి, నర్సయ్య, రవికుమార్ యాదవ్, సిద్దయ్య తదితరులు ఉన్నారు.

## 27న బిఆర్ఎస్ రజతోత్సవ సభ

ప్రజాపక్షం /మల్లాపూర్ : ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ ముత్యంపేట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కరపత్రాలను అందించి రజతోత్సవ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రమేష్, రంజిత్, నాగరాజు, లింగారెడ్డి, రాజం, విజయ్, గౌరు నగేష్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాల 'ఆల్ఫోర్స్' ప్రభంజనం



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండో సంవత్సరం ఫలితాలలో జగిత్యాలలోని అల్ఫోర్స్ జూనియర్ కాలేజెస్ విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను హఫ్సా హస్నాయన్ 468, సౌందర్యకారి లహరి 468,వి అంజన 467,అనుగంటి నిషిత 467,ఎం ప్రత్యూష 466 పి నవ్య 466 బి అనన్య రెడ్డి 466జి చరిత 466చరణ్ 466 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో పల్లె భవజ్ఞ 493,ఎండి సంసియా 492, అర్ఫా తనీమ్ 491,మహీరా బాక్షి 491, కే మానిక 490, ఆయేషా ఫిర్దోస్ 490 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో సోబియా తస్నీమ్ 436 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలోవి ప్రసీద 994,వర్షిత్ 993,కృష్ణవేణి 992, ఫిర్దోస్ 992, ఏ నిషిత 991,పి మైథిలి 991,ఎన్ శ్రీయుక్త 990 మార్కులు రెండవ సంవత్సరం బైపిసి



విభాగంలో, సలేహా తబసుమ 990 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి అభినందించారు. మరిన్ని విజయాలు అంది పుచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేయాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడం కోసం రూపొందించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారంకలెక్టరేట్‌లో తొలిమెట్టు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతర o మాట్లాడుతూ 2024–25 విద్యా సంవత్సరంలో తొలిమెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లిష్, తెలుగు చదవడం రాయడం, గణితం లో కనీస అభ్యాసన సామర్థ్యం అందించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ అభినందించారు. జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న కల్వచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభన్ రావు, మల్యాల జడ్పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సత్య లక్ష్మి లను కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన

సమస్యలు పరిష్కరిస్తామన్న స్పెషల్ ఆఫీసర్



ప్రజాపక్షం/మందమర్రి : మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన సదస్సును ఎంపిడిఓ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పెషల్ ఆఫీసర్ అనిత లబ్ధిదారుల సమస్యలపై స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఇసుక రవాణా ఆర్థిక వెసులుబాటు కోసం డ్వాక్రా గ్రూపుల నుండి రుణం పొందే అంశాలపై ఈ సదస్సులో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హరీష్, కాంగ్రెస్ నాయకులు మాస్ సతీష్, పెంచాల రాజలింగు, కాపురపు రవి, సమ్మయ్య, ఐకెపి తిరుమల అధ్యక్షురాలు సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈగ లింగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు చల్లని నీటి సరఫరా



ప్రజాపక్షం/ కాగజ్ నగర్ : ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికుల కోసం శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ చల్లని నీటిని అందిస్తోంది అని సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఇంటర్ సిటీ, కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించే పిల్లలు, వృద్ధుల కోసం రైల్వే అధికారుల అభ్యర్థన మేరకు ఈ సదుపాయం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. పెరుగుతున్న వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో అప్రమత్తం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్




ప్రజాపక్షం/మంచిర్యాల : వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు సూచించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండ దెబ్బ తగిలే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, షుగర్ వ్యాధిగ్రస్తులు ఎండలో తిరగవద్దని ఆయన కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో సిబ్బందిని, వైద్యులను అప్రమత్తం చేశామని, ప్రతి గ్రామంలో ఓఆర్‌ఎస్ డిపో ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాలో 74 వేల ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల పరిధిలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వడదెబ్బ కేసుల వివరాలు తెలుసుకునేందుకు స్థానిక వైద్యాధికారి, పోలీస్ ఇన్స్పెక్టర్, తహసీల్దార్‌తో కూడిన త్రీ మెన్ కమిటీని ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖలతో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఏర్పాటు చేశామని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఉదయం 11 గంటలలోపు తమ పనులు పూర్తి చేసుకోవాలని, ఎండలో తిరగకుండా ఇంటి వద్దనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి పనులకు వెళ్లేవారు, రేషన్ షాపుల వద్ద, ఇటుక బట్టీల వద్ద, నిర్మాణ పనుల వద్ద నీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్యులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అనంతరం జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో కరపత్రాల ద్వారా కూడా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలు వ్యక్తిగతంగా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా మంచి నీరు త్రాగాలని, రోడ్లపై అమ్మే ఆహార పదార్థాలు తీసుకోరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. భానుడి తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ మార్పుల వల్ల పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. అత్యవసర సేవల కోసం 108 అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచామని, జిల్లా ఆస్పత్రి, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉంటారని, ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్ల నియామకానికి దరఖాస్తులు

జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య

ప్రజాపక్షం/మంచిర్యాల : తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్లను నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టనున్నారు. ప్రతి మండలం నుండి ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తెలుగు సబ్జెక్టుకు 02, పరిసరాల విజ్ఞానానికి 02, ఇంగ్లీష్‌కు 02, మ్యాథ్స్‌కు 02 పోస్టులు కేటాయించబడ్డాయని, జిల్లా స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తెలుగు సబ్జెక్టుకు 02, పరిసరాల విజ్ఞానానికి 02, ఇంగ్లీష్‌కు 02, మ్యాథ్స్‌కు 02, అలాగే ఉర్దూ మీడియంలో ఉర్దూకు 02, మ్యాథ్స్‌కు 01, పరిసరాల విజ్ఞానానికి 01 పోస్టులు భర్తీ చేయబడతాయని తెలిపారు. ఉన్నత పాఠశాల స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తెలుగు సబ్జెక్టుకు 04, హిందీకి 04, ఇంగ్లీష్‌కు 04, మ్యాథ్స్‌కు 04, ఫిజికల్ సైన్స్‌కు 04, బయోసైన్స్‌కు 04, సోషల్ స్టడీస్‌కు 04, ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు 04, స్పెషల్ ఎడ్యుకేషన్‌కు 04 పోస్టులు ఉన్నాయని, ఉర్దూ మీడియంలో ఉర్దూకు 02, మ్యాథ్స్‌కు 02, ఫిజికల్ సైన్స్‌కు 02, బయోసైన్స్‌కు 02, సోషల్ స్టడీస్‌కు 02 పోస్టులు కేటాయించబడ్డాయని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా రిసోర్స్ పర్సన్లుగా 04 పోస్టులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల రిసోర్స్ పర్సన్లుగా 04 పోస్టులను జిల్లా స్థాయిలో నియమించనున్నారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు ఫారాలను నింపి ఈ నెల 24వ తేదీ లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని ప్రకటనలో సూచించారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు ఈ నెల 28వ తేదీన ప్రకటించడం జరుగుతుందని, ఈ నియామకాలకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తిని 8985209588 నెంబర్‌లో సంప్రదించగలరని డిఇఓ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో రాణించిన జిల్లా విద్యార్థులు

రాష్ట్రంలోనే కొమురం భీం జిల్లా రెండవ స్థానం.. బాలికలదే పైచేయి

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : తెలంగాణలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుతంగా రాణించడంతో రాష్ట్రంలోనే 75.46 శాతంతో రెండో స్థానంలో నిలిచారు. మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం 70.49 శాతం, ద్వితీయ సంవత్సరం 79.52 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు డిఐఇఓ కళ్యాణి తెలిపారు. మొత్తం 9676 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. మొదటి సంవత్సరంలో 2133 మంది బాలురు హాజరు కాగా 59.55 శాతంతో 1255 మంది పాసయ్యారు. అదేవిధంగా మొదటి సంవత్సరంలో 2623 మంది బాలికలు పరీక్షకు హాజరు కాగా 80.39 శాతంతో 2099 మంది బాలికలు పాసయ్యారు. రెండో సంవత్సరంలో 2212 మంది హాజరు కాగా 71.78 శాతంతో 1564 మంది పాసయ్యారు. అదే విధంగా రెండో సంవత్సరంలో 2708 మంది బాలికలు పరీక్షకు హాజరు కాగా 90.45 శాతంతో 2484 మంది బాలికలు పాసయ్యారని డిఐఇఓ తెలిపారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభంకానున్నట్లు తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం పథకంపై మండల స్థాయి కమిటీ సమావేశం



ప్రజాపక్షం/వాంకిడి : వాంకిడి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు మండల ప్రత్యేక అధికారి రాథోడ్ భిక్కు ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకంపై మండల స్థాయి కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశం ఆర్థికంగా వెనుకబడిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఇబిసి/ఇడబ్ల్యూఎస్ యువతీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం అందించే అంశంపై నిర్వహించారు. సమావేశంలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక విధానం, ఇతర ముఖ్యమైన అంశాలపై మండల కమిటీ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ఎంపికకు సంబంధించిన విధి విధానాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాథోడ్ భిక్కుతో పాటు ఎంపిడిఓ వి.ప్రవీణ్ కుమార్, ఎపిఎం మహేష్, వాంకిడి ఎస్‌బిఐ, టిజిబి బ్యాంక్ మేనేజర్లు, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి




జాతీయ జెండాతో ముస్లింల భారీ ర్యాలీ

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని కాగజ్‌నగర్‌లోని ముస్లింలు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని ముస్లిం సంఘాల నాయకులు, కుల పెద్దలు జామియా మస్జిద్ నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముస్లిం సంఘాల నాయకులు, మసీదు ఇమామ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా వక్ఫ్ చట్టాన్ని సవరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సవరణ ద్వారా కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ సంస్థల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని వారు అభిప్రాయపడ్డారు. ఇది నేరుగా మత హక్కుల్లోకి చొరబడటమే కాకుండా, వక్ఫ్ ఆస్తులను అపహరించే కుట్రలో భాగమని వారు ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాకు వినతి పత్రాన్ని అందజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి రాజ్యాంగ పుస్తకాన్ని అడిషనల్ ఎస్‌పికి బహుమతిగా ఇచ్చారు. ఈ ర్యాలీలో పట్టణంలోని వివిధ మసీదుల ఇమామ్‌లు, కుల పెద్దలు, మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, హాజీ, మతిన్, నియాజ్ బాబా, యూసుఫ్, హఫీజ్ రియాజ్ మరియు ముంజం ఆనంద్, సునీల్, పొన్నం రమేష్ వంటి వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

ప్రజాపక్షం/తిర్యాణి : తిర్యాణి మండలం గిన్నెధరి గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సిడాం భాగ్యలక్ష్మి (58) చికిత్స పొందుతూ మృతి చెందారని తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం, భాగ్యలక్ష్మి గ్రామంలో వివాహ వేడుకకు హాజరై రోడ్డు దాటుతుండగా తిర్యాణి నుండి గుడిపేట వైపు అతి వేగంతో వస్తున్న ద్విచక్ర వాహనదారుడు కొర్వేత లక్ష్మిపతి ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన భాగ్యలక్ష్మిని మొదట గిన్నెధరి ప్రాథమిక వైద్యశాలకు తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి ఆమె మృతి చెందారు. మృతురాలి కుమారుడు సిడాం కాశీనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## సంఘానికి ఎన్నికలు నిర్వహించాలి



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : సిర్పూర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించింది. కాగజ్‌నగర్ పట్టణంలోని భట్పల్లి చౌరస్తా వద్ద గల మున్నూరు కాపు సంఘ భవనంలో మంగళవారం మున్నూరు కాపు కులస్తుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ప్రస్తుత అధ్యక్షులు కలికోట రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం ఎన్నికలు నిర్వహించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్‌నగర్, సిర్పూర్ టి, కౌటాల, బెజ్జూర్, చింతలమానపల్లి, పెంచికల్‌పేట్, దహెగాం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఈ నెల 30వ తేదీని చివరి గడువుగా నిర్ణయించారు. ప్రతి సభ్యుడు రూ.100 చెల్లించి తప్పనిసరిగా సభ్యత్వం పొందాలని కోరారు. ఈ సమావేశంలో ఏడు మండలాల మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** వరంగల్ జిల్లాలో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీలో మంగళవారం సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కన్వీనర్ లెండుగురె శ్యామ్‌రావు ఆదేశాల మేరకు రజతోత్సవ సభ విజయంతం కోసం ఉత్సాహభరితమైన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని, ఉపాధి హామీ కూలీలు, స్థానిక ప్రజలతో చలో వరంగల్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కోయవాగు మాజీ ఉప సర్పంచ్ ఆదె రాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం చేసిన కృషిని, బిఆర్ఎస్ ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆదె శ్రీనివాస్, కామ్రే విజయ్, శెండె శ్రీహరి, వడ్డె నర్సింహా, గుర్ల మహేందర్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఎడపల్లి :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష పడినట్లు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన తనిఖీలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడపడంతో పట్టుబడిన అంబం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష ను విధించారు. ఆ వ్యక్తిని స్థానిక పోలీసులు కోర్టులో హాజరు పర్చగా బోధన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడపరాదని ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.

## నేడు ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి శివారులోని హనుమత్ సమేత ఆత్మలింగేశ్వర ఆలయం 13వ వార్షికోత్సవం నేడు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ విచ్చేస్తున్నారన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, అన్నదానం తదితర కార్యక్రమాలుంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# రాజ్యాంగంపై అమిత్ షా వ్యాఖ్యలు దుర్మార్గం




**ప్రజాపక్షం/దండేపల్లి :** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవని, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేసే విధంగా ఉన్నాయని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, మాజీ ఎంపిపి గడ్డం శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం దండేపల్లి మండలంలోని చింతపల్లి, తానిమడుగు, నెల్కి వెంకటపూర్ గ్రామాల్లో చివరి రోజున జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, హోం మంత్రి అమిత్ షా ఇటీవల పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ దిగజారుడు మాటలు మాట్లాడి రాజ్యాంగాన్ని, స్వాతంత్ర్య భారత వాణిని అవమానపరిచారని విమర్శించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గాంధీ, అంబేద్కర్ వంటి మహనీయుల చరిత్రను కించపరచడానికి కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రాజ్యాంగాన్ని, మహనీయుల స్ఫూర్తిని కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు శాంతియుతంగా పోరాడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అక్కల శకుంతల, నాయకులు బొడ్డు కమలాకర్, కంది సతీష్, వనపర్తి మాలిక రవి, గొర్ల మధుకర్, చుంచు చందు, పెంద్రం శ్రీను, మలోవత్ రాజు నాయక్, గొంటి మహేందర్, మండల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు, పుస్తకాల అమ్మకాలపై చర్యలు



జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ

**ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి :** ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ డిమాండ్ చేశారు. ఇలాంటి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. మంగళవారం మంచిర్యాలలోని ఐబి చౌరస్తాలోని జాతీయ విద్యార్థి సమైక్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వంశీ మాట్లాడారు. మంచిర్యాల జిల్లాలో కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేపడుతున్నాయని, యాజమాన్యాలు తమ సిబ్బందిని విద్యార్థుల ఇళ్లకు పంపి మాయమాటలతో అడ్మిషన్లు చేయిస్తూ, విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని, అంతేకాకుండా కొన్ని పాఠశాలలు ముందుగానే పుస్తకాలు, స్టేషనరీ అమ్ముతున్నాయని, మరికొన్ని వారికి అనుకూలమైన పుస్తకాల దుకాణాల్లో పెట్టి అమ్ముతున్నాయని తెలిపారు. అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా కొత్త విద్యాసంస్థలు వెలుస్తున్నాయని, కొన్ని కార్పొరేట్ పాఠశాలలు ముందస్తుగా సగం ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాల నుండి సిబ్బందిని, పిఆర్ఓలను పంపి అడ్మిషన్లు చేయిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఇలాంటి సంస్థలను నమ్మవద్దని, ముందస్తు ఫీజులు చెల్లించవద్దని కోరారు. వేసవి సెలవుల్లోనూ కొన్ని యాజమాన్యాలు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు మానసిక ఇబ్బందులు కలిగిస్తున్నాయని, ఇన్ని జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం విడ్డూరమని, వెంటనే అధికారులు స్పందించాలని, లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సామల శివతేజ, నాయకులు హరీష్, గౌస్ బాబా, రమేష్, హరీష్, ప్రసాద్ పాల్గొన్నారు.

# క్యాతనపల్లి ప్రెస్‌క్లబ్ నూతన ఎన్నిక



**ప్రజాపక్షం /రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మంగళవారం కొలువుదీరింది. క్లబ్ గౌరవాధ్యక్షుడు పిలుమాల్ల గట్టయ్య నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఆరంధ స్వామి అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, ఈదునూరి సారంగ రావు ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టనున్నారు. బండ అమర్నాథ్ రెడ్డి కోశాధికారిగా వ్యవహరించనున్నారు. ప్రెస్ క్లబ్ కు దిశానిర్దేశం చేసే ముఖ్య సలహాదారు బాధ్యతను కలువల శ్రీనివాస్ స్వీకరించగా, అరెల్లి గోపికృష్ణ ప్రచార కార్యదర్శిగా తన బాధ్యతలు నిర్వర్తించనున్నారు. గంగారపు గౌతమ్ కుమార్ కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మారపల్లి వేణుగోపాల్ రెడ్డి, కొండ శ్రీనివాస్, నాంపల్లి గట్టయ్యలు ఎన్నిక కాగా, పొనగంటి దుర్గా రాజేంద్రప్రసాద్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులయ్యారు. సహాయ కార్యదర్శులుగా నెల్లూరి శ్రీనాథ్ మరియు పురుషోత్తం గంగులు యాదవ్ ఎన్నికయ్యారు. నూతన సభ్యులుగా దాసరి స్వామి, కొమ్ము సదానందం, దుర్గం వెంకటస్వామి, మాషపత్రి ప్రవీణ్, మోరే రవీందర్‌లు ఎన్నికైనట్లు గౌరవాధ్యక్షుడు గట్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు కలువల శ్రీనివాస్, నూతన అధ్యక్షుడు ఆరంధ స్వామి మాట్లాడుతూ, జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఎన్నికైన నూతన కమిటీకి ప్రభుత్వ, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు తమ సహకారాన్ని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే

ఎల్లమ్మ ఆలయ ప్రతినిధులు

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ప్రజలపై ఆ అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని ఎల్లమ ఆలయ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కుంకుమార్చన చేశారు. ఆదిశంకరాచార్య భగవాన్ నామ సంకీర్తన



మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అమ్మవారి చరిత్రను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కొండిన్య గౌడ సంఘం సభ్యులు, ఆలయ నిర్వాహకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై సమన్వయ సమావేశం

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమ నిర్వహణ కొరకు ఈ నెల 24వ తేదీన సాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం ఆవరణలో సమన్వయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి ఎం.వి. రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్, ఇతర స్టాక్ హోల్డర్లు తప్పనిసరిగా హాజరుకావాలని, నెగోటిబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ పరిధిలో కొనసాగుతున్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నిరుపేదలే లబ్ధిదారులు కావాలి



ఇందిరమ్మ కమిటీలకు ప్రత్యేక అధికారి ప్రభాకర్

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వివక్ష చూపకుండా నిరుపేదలను ఎంపిక చేయాలని మండల ప్రత్యేక అధికారి (ఇరిగేషన్, ఇఇ) ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సూచించారు. ఇళ్ల నిర్మాణ సామగ్రి కొనుగోలులో అందరూ కలిసికట్టుగా ఉండి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎల్కపల్లి రైతు వేదికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీల పాత్రను వివరించారు. అనంతరం ఎంపిడిఒ ఆల్బర్ట్ లోడ్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులు త్వరగా రుణాలు తీసుకొని ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ లబ్ధిదారులుగా ఉన్న అర్హులైన ద్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేస్తామని, రుణాలు పొందిన వారు బ్యాంకు నిబంధనల ప్రకారం తిరిగి చెల్లించాలని సూచించారు. అర్హుల జాబితా తయారు చేసి సంబంధిత అధికారులు ఐకెపి ఏపిఎం, పంచాయతీ కార్యదర్శికి అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ ఆర్ డబ్ల్యుఎస్ ఖదీర్, ఎఇ మనీషా, ఏపిఎం కోనయ్య, పంచాయతీ కార్యదర్శులు, అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భూ భారతి సేత్వార్ సమస్య పరిష్కారం



భూములకు సంబంధించిన ప్రతి సమస్య పరిష్కరింబడుతుంది : తహసీల్దార్ మల్లేష్

**ప్రజాపక్షం/సోన్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం పైన సోన్ తహసిల్దార్ మల్లేష్ మంగళవారం న్యూ వెల్మల్ గ్రామంలో అవగాహన కార్యక్రమం కల్పించారు.వీరు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి రైతుల భూములను ఎలాంటి సమస్యనైనా భూభారతి చట్టంలో పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ గ్రామస్తులు ఎప్పటినుంచో సేత్వార్ సమస్యతో సతమతమవుతున్నారని భూభారతి చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తామని అన్నారు.రైతులు అడిగినటువంటి సందేహాలను నివృత పరిచారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజమల్లు,సెక్రటరీ భూపాల్ రెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రొద్ద రాజేశ్వర్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రం నీడలో మస్కాపూర్ ఉన్నత పాఠశాల



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పి.ఎ.శ్రీ ఉన్నత పాఠశాల భద్రత,నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల భద్రత కోసం 15 సిసి కెమెరాలు, వీటి కోసం ప్రత్యేకంగా టీవీని ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు అన్నారు. మంగళవారం వీటిని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, మధ్యాన్న భోజనం, విద్యార్థుల త్రాగునీటి ప్లాంట్, గ్రౌండ్ తరగతి గదుల్లో వీటిని ఏర్పాటు చేసినటు తెలిపారు.ఈ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకునేలా 4 గురు టీచర్లతో కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లిడించారు.

## ఇసుక లేక ఇబ్బందులు

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో నూతనంగా ఇండ్లు నిర్మించుకునే వారు ఇసుక లేక నాన ఇబ్బంది పడుతున్నారు. నాయకుల కొట్లాట వాళ్లనే మోర్తాడ్‌లో ఇసుక కరువైందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం మండలంలోని సుంకెట్ గ్రామంలో గల పెద్దవాగులో ప్రభుత్వం ఇసుక పాయింట్ పెట్టి ప్రభుత్వ అనుమతితో ఇసుక సరఫరా చేసే వారని కానీ నాయకుల కొట్లాట వల్ల ప్రస్తుతం ఇసుక సరఫరా నిలిచిపోయిందని, దీంతో గ్రామంలో నూతనంగా ఇండ్లు నిర్మించుకునే వారికి ఇంటి నిర్మాణం కష్టంగా మారిందని అంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైన్నింగ్ శాఖల అధికారులు కలిసి ఇంకా ఎక్కడైనా ఇసుక పాయింట్ పెట్టి ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల ద్వారా తక్కువ ధరకు ఇసుక సరఫరా చేసి ఇంటి నిర్మాణాలు చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఫిర్యాదుల స్వీకరణ



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో బుధవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ బైంసా క్యాంపు కార్యలయంలో ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉంటారు. జిల్లా భరోసా సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారు. బైంసా సబ్ డివిజన్ లో ఉన్నటువంటి ఫిర్యాదు దారులు ఎస్పీ నేరుగా ఫిర్యాదులు ఇవ్వవచ్చు అన్నారు.

# ధరణి రికార్డుల్లో తారుమారు..
# రిటైర్డ్ ఉపాధ్యాయురాలి భూమి మాయం

### కాంగ్రెస్ నేత బంధువులకు అక్రమ పట్టాలు?
### బాధితురాలి ఎనిమిదేళ్ల పోరాటం





**ప్రజాపక్షం/చెన్నూరు :** రెవెన్యూ రికార్డుల నుంచి పేదల భూముల వివరాలు మాయం చేస్తూ, అక్రమార్కులకు తప్పుడు మార్గంలో పట్టాలు మంజూరు చేస్తున్న అధికారుల నిర్వాకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు జక్కం బుచ్చమ్మ గత ఎనిమిది సంవత్సరాలుగా తన భూమి కోసం న్యాయ పోరాటం చేస్తూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. బుచ్చమ్మకు చెందిన కత్తెరశాల శివారులోని సర్వే నెంబర్లు 405/6, 405/10/2లో ఉన్న మూడెకరాల భూమి వివరాలు ధరణి రికార్డుల నుంచి మాయమయ్యాయి. కొందరు అక్రమార్కులకు రెవెన్యూ అధికారులే అక్రమంగా పట్టాలు మంజూరు చేశారని బాధితురాలు ఆరోపిస్తున్నారు. తనకు జరిగిన అన్యాయంపై ఎనిమిది ఏళ్లుగా పోరాడుతున్నా తన గోడు వినేవారు కరువయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కత్తెరశాల శివారులోని సర్వే నెంబర్ 405లో దాదాపు 51 ఎకరాల భూమి ఉండగా, అందులో మూడున్నర ఎకరాల ప్రభుత్వ స్థలం కూడా ఉంది. అయితే, తన మూడెకరాల భూమితో పాటు ప్రభుత్వ స్థలం కూడా అన్యాక్రాంతమైందని బుచ్చమ్మ వాపోతున్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా ఓ కాంగ్రెస్ నాయకుడి కుటుంబ సభ్యుల పేరున 405/1ఆ, 405/1ఇ వంటి కొత్త సర్వే నెంబర్లు సృష్టించి అక్రమంగా పట్టాలు మంజూరు చేశారని ఆమె ఆరోపిస్తున్నారు. అధికారులు మామూళ్ల మత్తులో చేసిన తప్పులకు తాను ఎనిమిది ఏళ్లుగా నరకయాతన అనుభవిస్తున్నానని బుచ్చమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్వే నెంబర్ 405లోని భూములపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని, తన భూమి పట్టాను తిరిగి ఇప్పించాలని ఆమె అధికారులను వేడుకుంటున్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/కుంటాల :** 27న వరంగల్ లో జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడంలో భాగంగా వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్,బి.ఆర్.ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లోలం శ్యాంసుందర్ ప్రారంభించారు. మంగళవారం కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో వాల్ రైటింగ్ ప్రారంభోత్సవం సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, నిర్మల్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు పెంటావార్ దశరథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరిగిందని,ప్రస్తుత ప్రభుత్వం పేద బడుగు వర్గాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో గత 15 నెలలుగా కాంగ్రెస్ పార్టీ పాలన గాడి తప్పిందన్నారు.సభ ద్వారా పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా దశా నిర్దేశం చేసి,శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపనున్నట్లు తెలిపారు.మారుమూల గ్రామంల్లో బీఆర్ఎస్ జరతోత్సవం సభ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వారిని ఎక్కువ సంఖ్యలో సభకు తీసుకోచ్చేల కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, పార్టీ నిర్మల్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు పెంటావార్ దశరథ్, డా.శ్రీనివాస్, రజినీకాంత్, రాకేష్ కటకం, రమేష్, వంశీ, బోండా రవి,సతీష్,గైని సునీల్, నరేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




## మార్క్సిజం ఫలితాలను ప్రపంచానికి
# అందించిన ఘనత కామ్రేడ్ లెనిన్‌ది

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** మార్క్సిజం ఫలితాలను ప్రపంచానికి అందించిన ఘనత, మార్క్సిస్టు మహా ఉపాధ్యాయుడు కామ్రేడ్ లేనిన్ అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నిజామాబాద్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. మంగళవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నిజామాబాద్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో కామ్రేడ్ లెనిన్ 156వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్క్సిజం ఫలితాలను ప్రపంచానికి తొలిసారి అందించిన ఘనత కామ్రేడ్ లెనిన్‌దన్నారు. ఆధునిక రష్యానిర్మాతగా, మార్క్సిజాన్ని దేశ పరిస్థితులకు అనుగుణంగా అన్వయించుకుని విప్లవాన్ని విజయవంతం చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు డి. రాజేశ్వర్, డి.కిషన్, బి. మురళి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా, నాయకులు జలందర్, గంగాధర్, రమేష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఎస్ఐగా రమేష్ గోకల బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఆర్మూర్ పోలీసు స్టేషన్‌లో నూతన ఎస్ఐగా రమేష్ గోకల ఇటీవలే పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన మహేశ్ నిజామాబాద్ సిపి కార్యాలయానికి అటాచ్ చేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి, తనవంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపి



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా మంగళవారం బాధ్యతలు చేపట్టిన జి.వి.ఎన్. భరత లక్ష్మిని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. భరత లక్ష్మి హైదరాబాద్‌లోని లేబర్ కోర్టులో ప్రిసైడింగ్ అధికారిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన జిల్లా న్యాయమూర్తుల బదిలీల్లో భాగంగా వీరు నిజామాబాద్‌కు బదిలీపై వచ్చారు. కాగా ఇక్కడ పనిచేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పెద్దపల్లి జిల్లా జడ్జిగా బదిలీ అయిన విషయం తెలిసిందే.

## గల్ఫ్‌కు పంపిస్తానని మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన కొంతమంది యువకులను గల్ఫ్ దేశానికి పంపిస్తానని చెప్పి రూ. 3 లక్షల 10వేలు వసూలు చేశాడని తీరా చూస్తే గల్ఫ్‌లో ఉద్యోగం లేదని తమని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. జాన్కంపేట్ గ్రామానికి చెందిన షేక్ అఖిల్ అనే యువకుడు వృత్తిరీత్యా ఆటో నడుపుతూ ఉండేవాడు. ఈ క్రమంలో హైదరాబాద్ కు చెందిన ఎండి హాజీ అనే గల్ఫ్ ఏజెంట్ తన బావ మరిది అయిన షేక్ ముక్తార్ ద్వారా పరిచయం అయ్యాడని, మంచి వేతనంతో ఉద్యోగాలు ఉన్నావని నమ్మబలికి గల్ఫ్ దేశానికి ఉపాధి నిమిత్తం పంపేందుకు తనతో పాటు జాన్కంపేట్ గ్రామానికి చెందిన మరో ఐదుగురి వద్ద కలిపి గల్ఫ్ ఏజెంట్ ఎండి హాజీ కి రూ. 3లక్షల 10వేలు చెల్లించడం జరిగిందని తెలిపారు. అయితే తమకంటే ముందు ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను గల్ఫ్ దేశానికి పంపగా అక్కడ ఉపాధి లేక గత రెండు నెలలుగా ఇబ్బందుల పాలవుతున్నారని తెలిసి తమ డబ్బులు తమకు ఇవ్వాలని కోరగా సమాధానం లేదని తామో మోసపోయామని తెలిసి మంగళవారం డపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

### ఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకుల నిరవధిక సమ్మె కొనసాగింపు

**ప్రజాపక్షం/బైంసా :** ఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకుల నిరవధిక సమ్మెలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలకు సంబంధించి జీవో 21ని ఉపసంహరించుకొని కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఈ కార్యక్రమాన్ని చేపడుదున్నాము.విశ్వవిద్యాలయంలో విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్నమని,విశ్వవిద్యాలయ స్థాపన నుండి దాదాపుగా 17 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయానికి సేవలందిస్తున్నామని,తమ సేవలను గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని అధికారులు ఆదేశించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి ప్రశాంతి,శ్రీమతి రజిత,శ్రీకాంత్,ఏ విజయకుమార్,ప్రభాకర్ రావు.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



